క్లుప్తంగా

గాన గంధర్వుడికి ఘన నివాళి



నరసరావుపేట ఈస్ట్: గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం నాల్గవ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం పట్టణ కళాకారులు ఘన నివాళులర్పించారు. ప్రకాష్‌నగర్ టౌన్‌హాల్‌లోని ఎస్పీ బాలు విగ్రహానికి పూలమాలలు వేసి గాయకునిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. శ్రీనరసరావుపేట కళావేదిక వ్యవస్థాపకుడు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, మంజీరా మెలోడీస్ గాయకుడు కొఠారి రంజిత్‌కుమార్, శ్రీనాథ సాహితీ పరిషత్ అధ్యక్షుడు స్వర్ణ చిన రామిరెడ్డి, శ్రీవాసవీ మిత్రమండలి అధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ తరగతులు

శావల్యాపురం: స్టూడెంట్స్ టీచర్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్ (ఎస్.టి.ఈ.పీ) వారి సారథ్యంలో ఉచితంగా ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు అక్టోబరు 4,5,6 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో–2 పుసులూరి లలితాకుమారి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ దసరా సెలవులు సందర్భంగా ఉపాధ్యాయులే వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులుగా కావటానికి ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. తుళ్ళూరు మండలం నెక్కల్లు గ్రామం శ్రీరమణారావు– సావిత్రిమ్మ ధ్యాన ఆరోగ్య ఆశ్రమంలో ఉపాధ్యాయుల కుటుంబ సమేతంగా ఈ తరగతులకు హాజరు కావచ్చునన్నారు. ఈ తరగతుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు ఉచిత భోజన వసతితో పాటు పార్టిసిపేషన్ ధ్రువీకరణ పత్రం అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు డాక్టర్ ప్రత్యూష సూబ్బారావు సెల్‌నంబరు 90306 44440, ధర్మారెడ్డి– 8143234555లను సంప్రదించాలన్నారు.

వినుకొండలో ఎరువుల కొరత లేదు

ఏడీఏ బోయపాటి రవిబాబు

శావల్యాపురం: నియోజకవర్గంలో ఎరువుల కొరత లేదని వినుకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) బోయపాటి రవిబాబు చెప్పారు.. నియోజకవర్గంలో అన్నీ రైతుసేవా కేంద్రాలతో పాటు సొసైటీల్లో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండటానికి వ్యవసాయ అధికారులు రైతుసేవా కేంద్రం వీఏఏల పర్యవేక్షణలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. సొసైటీలకు 200 మెట్రిక్ టన్నులు డీఏపీ యూరియా సంచులు వస్తాయన్నారు. ఎరువుల విషయంలో రైతులు ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు. సొసైటీలు, రైతుసేవా కేంద్రాలు, ప్రవేటు వ్యాపారస్తులు ఎంఆర్‌పీ ధరలకే ఎరువులు అమ్మకాలు చేయాలని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల అమ్మకాలపై రైతుల నుంచి ఫిర్యాదులకు తావులేకుండా పారదర్శకంగా సేవలు అందించాలన్నారు.

పోటీ పరీక్షలకు భారీగా విద్యార్థులు హాజరు

శావల్యాపురం: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని ఐదు జడ్పీ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు చెకుముకి పోటీలు నిర్వహించినట్లు జన విజ్ఞాన వేదిక మండల కమిటీ సభ్యులు బోయపాటి తివిక్రమ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా శావల్యాపురంలో జెడ్పీ ఉన్నత పాఠశాలో 8,9,10 తరగతుల విద్యార్థులు రాస్తున్న పరీక్ష కేంద్రాన్ని ఎంఈవో పుసులూరి లలితాకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడ్డపాటి విజయలక్ష్మిలతో పాటు జనవిజ్ఞాన వేదిక మండల కమిటీ సభ్యులు పరిశీలించారు. ఐదు జడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి నాలుగు మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు జనవిజ్ఞాన వేదిక కమిటీ సభ్యులు బోయపాటి తివిక్రమ్ తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు ఆయా పాఠశాలల తరుపున ఒక టీంగా మండల స్థాయిలో జరిగే చెకుముకి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఉపాధ్యాయులు సీనియర్ ఆంగ్ల బోధకులు బెజవాడ నాగేశ్వరరావు, కుమ్మరి శ్రీనివాసరాజు, భువనేశ్వరి, హాబి, జన విజ్ఞాన వేదిక మండల కమిటీ సభ్యులు ఎ.వసంతరావు, సంద్రపాటి చలపతిరావు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

సత్తెనపల్లి: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంలోని అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించిన పోషణ మాసోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన చిరుధాన్యాలను ఆహారంలో తీసుకోవడం వల్ల రోగాల బారిన పడకుండా ఉంటారన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్య పరిరక్షణ

దమ్మాలపాడు(ముప్పాళ్ల): పోషకాహారంతోనే ఆరోగ్య పరిరక్షణ సాధ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.జయలక్ష్మి తెలిపారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సత్తెనపల్లి పరిధిలోని దమ్మాలపాడు ఓసీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసోత్సవం నిర్వహించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయలక్ష్మి అవగాహన కల్పించారు.

క్రీడా పోటీల్లో సత్తా చాటారు

వినుకొండ(నూజెండ్ల): సెప్టెంబరు 23,24 తేదీల్లో పట్టణంలోని లయోలా పాఠశాలలో జరిగిన నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో గీతమ్స్ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. కృష్ణవేణి తెలిపారు. అండర్–14 విభాగం ఖోఖోలో ఎం. యోగి రంజిత్, కె. అక్షిత్, పి. అభిరామ్, అండర్ –17 ఖోఖోలో ఎస్. సాయి చరణ్‌రెడ్డి, ఎం.అభినాష్‌రెడ్డి, ఎస్.ప్రమోద్, కె.ఎల్.వి.సాయి గణేష్, కె.అభిలాష్‌రెడ్డిలు జిల్లా స్థాయి ఆటలకు అర్హత సాధించారని, అండర్ –17 వాలీబాల్ విభాగంలో ఎ. బాలనందీశ్వర్‌రెడ్డి, ఎల్. ఆనంద్‌లు, అథ్లెటిక్ విభాగంలో ఎస్. సాయి చరణ్‌రెడ్డి 800 మీటర్లలో ప్రథమస్థానం, 1500 మీటర్లలో ద్వితీయస్థానం, లాంగ్ జంప్‌లో మనోహర్ తృతీయస్థానం సాధించారని కరస్పాండెంట్ కోటిరెడ్డి వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పీఈటీలు సూర్యప్రకాష్, గోపి, సాల్మన్, వీరాంజనేయులు పాల్గొన్నారు.

కొండ్రముట్ల విద్యార్థుల ప్రతిభ

ఈపూరు: ఇటీవల వినుకొండ పట్టణంలోని లయోలా హైస్కూల్లో జరిగిన నియోజకవర్గస్థాయి ఆటల పోటీల్లో వివిధ కేటగిరిల్లో కొండ్రముట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు, బాలికలు ప్రతిభ కనపరచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులను బుధవారం పాఠశాల ఆవరణలో అభినందించారు. ఖోఖో బాలికల విభాగంలో 7వ తరగతి చదువుతున్న అక్షయ, ప్రియాంక, చరిష్మా, కబడ్డీలో 9వ తరగతి చదువుతున్న నజ్మా, ఆషాశ్రీ, జాస్మిన్, అథ్లెటిక్స్ విభాగంలో అక్షయ, ప్రియాకం, రెనహ్, సుహాసిని, విష్ణుప్రియ, హరిప్రియ, శివ, అనిల్ తదితరులు ప్రతిభ కనపరిచినట్లు తెలిపారు.



కొండ్రముట్ల విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జూడో పోటీలలో..

చిలకలూరిపేట: ఏపీ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్–14 జూడో రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 22 నుంచి 23 వరకు తిరుపతిలో నిర్వహించారు. ఈ పోటీలలో ఏఎంజీ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న అమూల్య పాల్గొని 45 కేజీల విభాగంలో రజిత పతకం సాధించింది. దీంతో పాటు రాష్ట్ర స్థాయిలో ఓవరాల్ ఛాంపియన్ షిప్‌లో మూడో స్థానంలో నిలిచిన ఉమ్మడి గుంటూరు జిల్లా భాగస్వామిగా నిలిచింది. ఈ విద్యార్థినికి గుంటూరు జిల్లా డీఈవో శైలజ, ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి తదితరులు అభినందించారు.



అమూల్యను అభినందిస్తున్న గుంటూరు డీఈవో శైలజ



ప్రతిభ చూపిన గీతమ్స్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

మాస్టర్ ప్లాన్ అప్రూవల్ చేయించండి

నూతన కమిషనర్‌ను కోరిన మున్సిపల్ లైసెన్స్‌డ్ సర్వేయర్ ఇంజినీర్లు



నరసరావుపేట: పురపాలక పరిధిలో కలిసిన ప్రాంతాల్లోని స్థలాలకు పన్నులు వేయాలని, మాస్టర్‌ప్లాన్ అప్రూవల్ చేయించాలని మున్సిపల్ లైసెన్స్‌డ్ ఇంజినీర్లు నూతన కమిషనర్ ఎం.జస్వంతరావును కోరారు. పురపాలక కమిషనరుగా సోమవారం బాధ్యతలు చేపట్టిన కమిషనరును బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మసాని కమలాకరరెడ్డి సారథ్యంలో అసోసియేషన్ ఇంజినీర్లు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియచేశారు. పురపాలక అభివృద్ధికి తమ వంతు సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఇంజినీర్స్ అసోసియేషన్ చైర్మన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌సింగ్, అధ్యక్షులు ఆర్. బ్రహ్మయ్య, కోశాధికారి అనిల్, ఉపాధ్యక్షులు వెంకట్‌నారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి ఆంజనేయులు ఇంజనీర్లు పాల్గొన్నారు.

కొనసాగిన పొలంబడి



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయాధికారులు



తూబాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులు, అధికారులు

నాదెండ్ల: తూబాడు, చిరుమామిళ్ళ గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం డీడీఏ శివకుమారి, నరసరావుపేట ఏడీఏ మస్తానమ్మ, నరసరావుపేట ఉద్యానవనశాఖ అధికారి నవీన్, మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్, పశువైద్యాధికారి సాంబశివారెడ్డి, చిలకలూరిపేట మార్కెట్‌యార్డు సూపర్‌వైజర్ నరసింహారెడ్డి, నాదెండ్ల ఎంపీపీ తలతోటి రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మస్తానమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం పత్తిలో గులాబీరంగు పురుగు ఉన్నందున వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు మందులు పిచికారీ చేసి ఎకరాకు 6–8 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వెటర్నరీ డాక్టర్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ పశువుల్లో గాలికుంటు వ్యాధి, గొంతువాపు వ్యాధి, జీవాల్లో వ్యాక్సినేషన్ తదితరాలపై వివరించారు. కార్యక్రమంలో ఉద్యానవన సహాయకులు కృష్ణచైతన్య, సుబ్బారావు పాల్గొన్నారు.

పత్తిలో తెల్లదోమ నివారణ చర్యలు చేపట్టాలి

నరసరావుపేట రూరల్: పత్తిలో తెల్లదోమ నివారణ చర్యలపై రైతులు దృష్టిసారించాలని డీఆర్‌సి డీడీఏ శివకుమారి తెలిపారు. మండలంలోని పెదరెడ్డిపాలెం, ములకలూరు గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి పంటను పరిశీలించి తెల్లదోమ ఆశించినట్టు గుర్తించారు. తెల్లదోమ నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పసుపు పచ్చని జిగురు అట్టలను ఎకరానికి 10 చొప్పున ఏర్పాటుచేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ మస్తానమ్మ, మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు, గ్రామ సర్పంచ్ ఇండ్లమూరి రామారావు, ఏఈవో కె.బ్రహ్మయ్య, వ్యవసాయ సహాయకుడు పి.పవన్‌కుమార్ పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో అధికదిగుబడులు

చిలకలూరిపేట: విత్తన శుద్ధితో అధిక దిగుబడులు సాధించవచ్చని నరసరావుపేట ఏడీఏ పి మస్తానమ్మ తెలిపారు. మండలంలోని మురికిపూడి, రామచంద్రాపురం గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేపగింజల కషాయంతో చీడపీడలను నివారించవచ్చని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం డీడీఏ శివకుమారి మాట్లాడుతూ గులాబీరంగు పురుగు నివారణకు పాటించవలసిన పద్ధతులు, లింగాకర్షక బుట్టల వినియోగం, రసం పీల్చే పురుగుల కోసం నీలిరంగు, పసుపు అట్టల వాడకం గురించి వివరించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

వెటర్నరీ డాక్టర్ దీప్తి , మార్కెట్ యార్డు సూపర్‌వైజర్ బాబురావు, మండల వ్యవసాయాధికారి టి శ్రీలత, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

రసాయనిక ఎరువులు మోతాదు తగ్గించాలి

శావల్యాపురం: మండలంలోని పొట్లూరు, ఇర్లపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ అధికారులు బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఈవో పురేటి అశోక వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు వివరించారు.

వ్యవసాయం పండుగలాగా చేసుకోవాలి

రొంపిచర్ల: వ్యవసాయాన్ని రైతులు పండుగలాగా చేసుకోవాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మండలంలోని మాచవరం గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం రైతులకు వ్యవసాయ సాగులో అందిస్తున్న సౌకర్యాలు గురించి వివరించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతులను వ్యవసాయ రంగంలో రాణించేలా అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రస్తుత తరుణంలో వరిపైరుపై ఆశిస్తున్న చీడపీడలు నివారణపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే మేలు

వినుకొండ(నూజెండ్ల): వ్యవసాయంలో ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే పెట్టుబడులు తగ్గి దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని నూజెండ్ల మండల వ్యవసాయాధికారిణి సుగుణాబేగం తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నూజెండ్ల మండలంలోని ముక్కెళ్లపాడు, ఐనవోలు రైతు సేవా కేంద్రాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతుల కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు.

16వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన

నరసరావుపేట: స్థానిక 16వ వార్డుల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, రాష్ట్ర బులియన్ మర్చంట్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, బీజేపీ నాయకులు రంగెశెట్టి రామకృష్ణ, చాంబర్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షులు వనమా సాంబశివ రావు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టులదే కీలకపాత్ర



మాట్లాడుతున్న డాక్టర్ రామ్‌చంద్

నరసరావుపేట రూరల్: ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టులదే కీలకపాత్ర అని ఎంఏఎం ఫార్మసీ కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు తెలిపారు. కేసానుపల్లిలోని ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో బుధవారం ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వసంత ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ బండ్ల రామ్‌చంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫార్మసిస్టులు ఔషధ నిపుణులని, రోగులకు డాక్టర్‌కు మధ్య వారధిగా ఫార్మసిస్టులు ఉంటారని తెలిపారు. అలాగే రిజిస్టర్డ్ ఫార్మసిస్టుల నియమ, నిబంధనలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థులు కళాశాల నుంచి కేసానుపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ చెరుకూరి మాల్యాద్రి, ఫార్మసీ ఆఫీసర్స్ బి.సురేష్‌బాబు, దొప్పలపూడి అశ్విని లను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.నరసింహా రావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాత్రలతోనే నులిపురుగుల నివారణ



చిలకలూరిపేట: నులిపురుగు నివారణ మాత్రలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఎంసీఆర్ మున్సిపల్ స్కూల్ హెచ్ఎం కె సుధ చెప్పారు. పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం నులిపురుగు నివారణ మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మాత్రలు వేసుకోవడం వలన జీర్ణాశయంలో నులిపురుగులు నివారించబడతాయన్నారు. క్రమం తప్పకుండా ఏడాదికి రెండుసార్లు భోజనం అనంతరం ఈ మాత్రలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు భోజనం చేసే ముందు చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, ఎ.నీలిమ, ఎన్.అంజమ్మ, ఎస్ఎన్ఎం ధనలక్ష్మి పాల్గొన్నారు.

విజయవాడలో 1000 కుటుంబాలకు సహాయం

- సహాయం చేసిన వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు
- మీడియాతో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట: నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు చేసిన సహాయంతో విజయవాడలో వరదలకు నష్టపోయిన సుమారు 1000 కుటుంబాల వారికి నిత్యావసరాలు అందజేయటం జరిగిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం తన గృహంలో మీడియాతో మాట్లాడారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వాంబే కాలనీలో సుమారు 800 కుటుంబాలకు నిత్యావసరాలు, దుప్పట్లు అందజేశామన్నారు. వారందరూ చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఇప్పటి వరకు వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందలేదని, సహాయం చేయటంలో కూడా పార్టీలు చూస్తున్నారని బాధితులు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేశారన్నారు. అలాగే సెంట్రల్ నియోజకవర్గంలోని అజిత్‌సింగ్ నగర్ కాలనీ వద్ద మరో 200 కుటుంబాలకు అందజేశామన్నారు. దీనికి సహకరించిన వారందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

సహాయం చేసిన నాయకులు, కార్యకర్తలు

ఎస్.సుజాతపాల్, అన్నం శివాచౌదరి, కట్టా బుజ్జి, సయ్యద్ సిలార్ భాష, వరవకట్ట చిన్నబుజ్జి, 30వ వార్డు షేక్ రెహమాన్, రెండోవార్డు వార్డు తిప్పరయ్య, కందుల ఎఙ్రా, కుక్కల పోలు, మాగులూరి రమణారెడ్డి, సానికొమ్ము రమణారెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, సానికొమ్ము కోటిరెడ్డి, ఎన్‌కె ఆంజనేయులు, జమ్ముల రాధాకృష్ణ, పూనూరి కోటిరెడ్డి, మరిపూడి రాంబాబు, బొమ్మ కృష్ణారెడ్డి, ముదబోయిన సుబ్బాయమ్మ, మూరె రవీంద్రారెడ్డి, వెన్నపూస నాగిరెడ్డి, ఉప్పలపాడు వెంకటరెడ్డి, అన్నవరప్పాడు రామిరెడ్డి, బుచ్చి బాపనపాలెం పుల్లారెడ్డి, ఊరా భాస్కరరావు, గురవాయపాలెం వసంతరావు, రెడ్డినగర్ ఇల్లూరి వీరరాఘవరెడ్డి, మాలపాటి తిరుపతిరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, మస్తాన్ రెడ్డి, రావిపాడు గొల్లపూడి బాలరాజు, లక్కపోగు బుజ్జి, బక్క మస్తాన్, చింత్రాల నాగార్జున, నటరాజ్, దివ్వెల రామకృష్ణ, ఏటీసీ పంతులు, వీరం భాస్కర్‌రెడ్డి, పచ్చవ రవి, పోతులూరి సుబ్బారెడ్డి, నిడమానూరి సురేంద్ర, కేపీ రంగారావు, స్వామి మాస్టర్, టి. నరేష్, చింతగుంట్ల రఘురామిరెడ్డి బ్రదర్స్ (హోలీవుడ్ రఘు), తలారి బాలరాజు, కనకా పుల్లారెడ్డి, మూరే రవీంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటప్పరెడ్డి, తన్నీరు శ్రీనివాసరావు, అన్నం రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు చిట్టిబాబు, భవనం నర్సిరెడ్డి, వల్లపు లక్ష్మయ్య, వల్లపు కోటి, ఈదా లింగారెడ్డి, అచ్చి శివకోటి, పానుగోటి వెంకటరావు, పడాల చక్రారెడ్డి, కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, మోత్కూరి వెంకటేష్, బత్తుల విష్ణు ఉన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించరూ...

- నిరుపయోగంగా మారిన రైతు సేవా కేంద్రం
- కొత్త ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణం



ఐనవోలు రైతు సేవా కేంద్రం (ఆర్‌బీకే)

వినుకొండ(నూజెండ్ల): మండల పరిధిలోని ఐనవోలు గ్రామంలో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా లక్షల రూపాయలు వెచ్చించి రైతు సేవా కేంద్రం (రైతు భరోసా కేంద్రం) నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నూతన భవనానికి విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంతో నేడు నిరుపయోగంగా మారింది. రైతు సేవా కేంద్రం నిర్మాణం పూర్తి చేసుకున్నా ఆ భవనాని కి విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఆ శాఖకు కట్టాల్సిన నగదు చెల్లించకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించలేదని సమాచారం. విద్యుత్ సౌకర్యం కోసం ఆ శాఖకు అప్లికేషన్ అందజేసినా నేటి వరకు కనెక్షన్ కోసం నగదు చెల్లించలేదు. దీంతో రైతు సేవా కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా రైతు భరోసా కేంద్రంకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేస్తారా లేక లక్షలాది రూపాయలతో వెచ్చించి నిర్మించిన ఆర్ఎస్‌కే భవనం అలా నిరుపయోగంగా వదిలేస్తారా అన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



నృత్యాలతో అలరిస్తున్న విద్యార్థినులు




విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల పాలకవర్గ ప్రతినిధులు, ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్

నరసరావుపేట ఈస్ట్: క్రమశిక్షణతో సమయపాలన పాటించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని వక్తలు తెలిపారు. శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల ఇంటర్మీడియేట్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ఆడిటోరియంలో ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయుగుప్త మాట్లాడుతూ, విద్యార్థి దశలో ఇంటర్మీడియేట్ విద్య కీలకమైనదని, విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా విద్యనభ్యసించాలని హితవు పలికారు. చదువుతో పాటు లలిత కళలు, క్రీడల్లో రాణించాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు తీసుకువచ్చేలా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాలకవర్గ ఉపాధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్.సుధీర్, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాస సాయి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోషకాహార మాసోత్సవాల్లో క్విజ్ పోటీలు

రొంపిచర్ల: పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా బుధవారం రొంపిచర్ల అంగన్‌వాడీ కేంద్రంలో పంచాయతీరాజ్, ఐసీడీఎస్, పౌరసరఫరాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. చిరుధాన్యాల గురించి వివరించారు. చిరుధాన్యాలతో ఆహార పదార్థాలను తయారు చేసే విధానాన్ని తెలియజేశారు. చిరుధాన్యాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఐసీడీఎస్ సూపర్ వైజర్ శశీదేవి వివరించారు. స్కూల్ పిల్లలకు పోషకాహారం గురించి వివరించటంతో పాటు క్విజ్ పోటీలు వివరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బి.లక్ష్మీ, కె.అంజమ్మ, కె.విజయ, ఎన్.విజయలక్ష్మీ, ఎస్. నాగమల్లేశ్వరి, ఎస్. కళావతి, వై. విఘ్నేశ్వరితో పాటు పలువురు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



తృణధాన్యాలు పౌష్టికాహారంతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకిస్తున్న మహిళలు

పచ్చదనం–పరిశుభ్రతను కాపాడాలి

నరసరావుపేట రూరల్: పచ్చదనం–పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని లింగంగుంట్ల పంచాయతీ కార్యదర్శి కెవి ప్రసాద్ తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంలోని శ్మశాన వాటిక వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామంలోని వీధుల వెంట ఉన్న వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ సాధించే లక్ష్యంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణను చేపట్టాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడే విధంగా పంచాయతీ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో యాదల మహానందరెడ్డి, ఎం.ప్రభుదాసు, వి. శ్రీరాములు, కొండలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రసాద్

ప్రమాదాల నివారణకు...



కాసుబ్రహ్మానందరెడ్డి ఎక్స్‌ప్రెస్ వేపై ప్రమాదాలు జరిగే స్థలాలను పోలీస్ శాఖ గుర్తించారు. ఈ మేరకు ప్రమాదాలు జరిగే స్థలా ల్లో డేంజర్ హెచ్చరికలు జారీ చేస్తూ హెచ్చరికలు జారీ చేస్తూ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఆ బోర్డులపై ప్రమాదాలు జరుగు స్థలాలని, నెమ్మదిగా వెళ్లాలని సూచిస్తూ ఏర్పాటు చేశారు. ఈ బోర్డులను బుధవారం రొంపిచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలోని జంక్షన్‌లో, అలాగే సుబ్బయ్యపాలెం సమీపంలోని జంక్షన్‌లో ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను రూరల్ సీఐ రామకృష్ణ పర్యవేక్షించారు. మండలంలో 25 కిలోమీటర్ల మీర విస్తరించి ఉన్న ఈ హైవేపై త్వరలో ప్రమాదాలు జరిగే అన్ని స్థలాల్లో ప్రమాదాలు నివారించేందుకు బోర్డులు ఏర్పాటు చేస్తామని సీఐ తెలిపారు.

–రొంపిచర్ల